**TELANGANA TRIBAL WELFARE RESIDENTIAL DEGREE COLLEGE (WOMEN)**
**HRD campus, DEVARAKONDA, NALGONDA-508248 (College code: 4133)**
**Recognized by UGC, India; Affiliated to Mahatma Gandhi University, Nalgonda.**
**e-mail: ttwrdcgirls.deverakonda@gmail.com; Mobile No: 9908330585**

Cultural activities

Vinayaka chavithi

వినాయక చవితి వేడుకలు

పురాణంలో 'గణ' అనే పదంలో 'గ' అంటే విజ్ఞానమని, 'ణ' అంటే తేజస్సు అని అర్థం వస్తుందని పండితులు చెబుతుంటారు. పంచమ వేదంగా చెప్పుకునే మహాభారతం రచయిత వేదవ్యాసుడు కూడా తన లేఖకుడిగా వినాయకుడిని నియమించినట్లు శాస్త్రాల్లో చెప్పబడింది.. హిందూ పురాణాల ప్రకారం, విఘ్నాలు తొలగించే వినాయకుడికే ప్రతి ఒక్కరూ మొట్టమొదటి పూజను చేయాలి. ఆ పరమేశ్వరుడు విఘ్నాధిపత్యం అధికారాన్ని విఘ్నేశ్వరుడికే ఇచ్చారు. ఇలాంటి విఘ్నాలను తోలగించే గణపతి పూజను మా కళాశాలలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది . తొమ్మిది రోజులు ఈ వేడుకను కళాశాల విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా నిష్టగా పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించుకోవడం జరిగింది. చివరి రోజున దేవుడికి పెట్టినటువంటి అలంకరించినటువంటి వస్తువులను వేలంపాట లో విద్యార్థినిలు పోటాపోటీగా పాల్గొనడం సంతోషించాల్సినటువంటి విషయం. విఘ్నేశ్వరుడి యొక్క శోభాయాత్రను విద్యార్థినిలు ఉత్సాహంగా ఉల్లాసంగా నిర్వహించడం జరిగింది.

విద్యార్థినులు ప్రతిరోజు పూజను నిర్వహించుట





Teej festival

**తీజ్**

గిరిజన తండాల్లో తరతరాలుగా వస్తున్న సంస్కృతి సంప్రదాయంగా ఈ తీజ్ పండుగను లంబాడీలు ఘనంగా జరుపుతారు. ఈ పండుగ బతుకమ్మను పోలి ఉంటుంది. తీజ్ను ఎనిమిది రోజుల పాటు పూజించి తొమ్మిదవ రోజు నిమజ్జనం చేస్తారు. ప్రతి ఏటా ఆషాఢ మాసంలో జరిగే తీజ్ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. తమకు మంచి వరుడు దొరకాలని పెళ్లీడు యువతులు తొమ్మిది రోజుల పాటు నవధాన్యాల మొలకలకు పూజలు చేయడం ఈ పండుగ ప్రత్యేకత. . నేటి హైటెక్ యుగంలోనూ తండాల్లో గిరిజనులు తమ సంప్రదాయాలను ఇంకా కొనసాగిస్తున్నారు.

పెళ్లికాని యువతులు వెదురు తట్టలో పుట్ట మట్టిని తెచ్చి అందులో నవధాన్యాలు విత్తుతారు.. 9 రోజుల పాటు ఉపవాస దీక్షలు ఉంటూ ప్రతిరోజూ ఉదయం సాయంత్రం మొలకలకు నీళ్లు పోస్తూ పూజలు చేస్తారు.

బంజారా సాంప్రదాయంలో అత్యద్భుతంగా జరుపుకునేటువంటి తీజ్ వేడుక మా కళాశాలలో జరుపుకోవడం చాలా సంతోషించాల్సినటువంటి విషయం.... ఈ వేడుక లో విద్యార్థినిలు ఎంతో ఉత్సాహంగా తొమ్మిది రోజుల నిష్టగా పూజలు నిర్వహించడం జరిగింది. విద్యార్థినిలు ఈ చివరి రోజున ఊయల కట్టి ఊగడం, వంటి కార్యక్రమాన్ని జరిపి ఎంతో ఘనంగా నిమజ్జనం  నిర్వహించడం జరిగింది.




.









Bathukamma vedukalu

బతుకమ్మ' పండుగను మన రాష్ట్రంలో ఆశ్వయుజ మాస శుద్ధ పాడ్యమి నుండి తొమ్మిది రోజుల పాటు జరుపుకుంటారు. ఈ బతుకమ్మ (గౌరి) పండుగ లేదా సద్దుల పండుగ దసరాకి రెండు రోజుల ముందు వస్తుంది.తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తరువాత బతుకమ్మను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నారు.అలాంటి పండుగను మన కళాశాలలో చాలా ఘనంగా జరుపుకోవడం జరిగింది. విద్యార్థులు ఈ వేడుకకు కళాశాల ప్రాంగణంలో చుట్టూ ఉన్నటువంటి సేకరించి బతుకమ్మను పేర్చి ఆడుకోవడం జరిగింది.





దీపావళి వేడుకలు

దీపావళి.. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే పండుగ. మన చుట్టూ ప్రతికూల శక్తులను తొలగించి.. నూతన వెలుగులు తీసుకొచ్చే గొప్ప పండుగ.  అందరి కి ఆరోగ్యం, సంతోషాన్ని కోరుకుంటూ సెలబ్రేట్ చేసుకునే పర్వదినమే దీపావళి ఆశ్వయుజ బహుళ అమవాస్య రోజు ఈ పండుగను జరుపుకోనున్నారు. ఈ  పండుగను కళాశాలలో గొప్పగా జరుపుకోవడం విశేషం. ఈరోజు పొద్దున విద్యార్థులు రంగురంగుల ముగ్గులు పెట్టడం ఈరోజు సంధ్యా సమయంలో దానిలో దీపాలు వెలిగించడం, టపాసులు కాల్చడం కళాశాల వాతావరణాన్ని ఎంతో ఆహ్లాదకరంగా మార్చివేసింది.



Dance program

జిల్లా స్థాయి క్రీడల శాఖ  వారు నిర్వహించినటువంటి కల్చరల్ పోటీలో మన కళాశాల విద్యార్థులు పాల్గొని జిల్లా స్థాయిలో మొదటి బహుమతి లభించడం జరిగింది. ఇక్కడ పాల్గొని మొదటి బహుమతి గెలిచినటువంటి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది.






# ఆకట్టుకున్న యువజనోత్సవం

ఉర్రూతలూగించిన విద్యార్థుల ప్రదర్శనలు

- కేపీఎం కళాశాలలో కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

రామగిరి, జనవరి 5 : విద్యార్థుల్లోని నైపుణ్యాలు వెలికితీసి ప్రతిభకు పదునుపెట్టేలా స్వామి వివేకానంద జయంత్యుత్సవాల్లో భాగంగా జిల్లా యువజన సర్వీసులు, క్రీడల శాఖ ఆధ్వర్యంలో నల్లగొండలోని కేపీఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం నిర్వహించిన 'జిల్లాస్థాయి యువజనోత్సవాలు' ఆకుట్టుకున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత నిర్దిష్ట లక్ష్యాన్ని ఎంచుకుని ఆ దిశగా చదివి జీవితంలో స్థిరపడి తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలని సూచించారు. స్వామి వివేకానందుడు చూపిన మార్గంలో యువత ముందుకు సాగాలని సూచించారు. దేశ భవిష్యత్ యువత చేతుల్లో ఉందని, ప్రతిఒక్కరూ సమాజంపై అవగాహన కలిగి ఉత్తమమైన రంగంలో రాణించాలన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. బాలు మాస్టర్ శిష్యులు చేసిన స్వాగత నృత్యం అలరించింది. కార్యక్రమంలో జిల్లా యువజన సర్వీసులు, క్రీడల అధికారి మక్బూల్ అహ్మద్, జడ్పీ కోఆప్షన్ సభ్యులు తీగల జాన్‌శాస్త్రి, కౌన్సిలర్లు బోయినపల్లి శ్రీనివాస్, సమీయుద్దీన్, టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కటికం సత్తయ్యగౌడ్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోనగిరి దేవేందర్, జాతీయ యువజన అవార్డు గ్రహీత గంజి రాజేందర్ పాల్గొన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థినులు







Holi celebration s

హోలీ పండుగ భారతీయ సంస్కృతిలో అత్యద్భుతంగా జరుపుకునేటువంటి పండుగ ఇది కుల మత భేదాలు లేకుండా అందరూ చేసుకునేటువంటి పండుగను కళాశాలలో ఎంతో ఘనంగా జరుపుకోవడం జరిగింది. హిరణ్యకశిపుని చెల్లెలైన హోలిక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవలీలతో తప్పించుకుంటాడు. హోలిక ఈ మంటలలో దహనమయ్యింది.....కానీ విష్ణువుకు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తితో ఎటువంటి గాయాలు లేకుండా తప్పించుకుంటాడు. అందుకే హోలిక దహన్ను (కామ దహనం) చేస్తారు.









Santh sevalal jayanthi

సంత్ సేవలాలు జయంతిని కళాశాలలో గిరిజన తండాలో ఏవిధంగా జరుపుకుంటారో అంతకంటే ఘనంగా కళాశాలలో జరపడం జరిగింది.బంజారా జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేసినటువంటి శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని . గిరిజనుల అభివృద్ధికి, సంస్కృతి, సాంప్రదాయాలకు కాపాడుకోవడం కోసం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ప్రోత్సాహాన్ని కలిగిస్తాయి.




